GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం
విశాఖపట్నం

## గీతం లో అట్టహాసంగా ప్రారంభం అయిన 'గుసాక్ కార్నివాల్'

## వందల సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు

విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, పరస్పరం ఆలోచనలను పంచుకోవడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి యువజనోత్సవం 'గుసాక్ కార్నివాల్-2018" (గీతం యూనివర్సిటి సైన్స్ యాక్టివిటీ సెంటర్) మంగళవారం తేది: 13-03-2018 న వందలాది మంది విద్యార్థుల సమక్షంలో అట్టహాసంగా ప్రారంభం అయింది. విద్యార్థుల సాంకేతిక ప్రదర్శనను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. గీతం నుంచి ఎందరో విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్నారని, మరికొందరు స్టార్టప్ కంపెనీలను ప్రారంభించారని వైస్-ఛాన్సలర్ తెలిపారు. 'గుసాక్' పేరిట గీతం లో నెలకొల్పిన విభాగానికి జాతీయ స్థాయి గుర్తింపు ఉందన్నారు. గౌరవ అతిధిగా హాజరైన భారత ప్రభుత్వ మేదో హక్కుల పరిరక్షణ విభాగం డిప్యూటీ మేనేజర్ బిజయకుమార్ సాహూ 'గుసాక్ కార్నివాల్-2018' విద్యార్థులు ప్రదర్శిస్తున్న పలు సాంకేతిక నమూనాలు పేటెంట్ హక్కులు పొందడానికి అర్హమైనవి ప్రశంసించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, సహాయ డైరక్టర్ డాక్టర్ ఎన్‌విఎస్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ అరుణలక్ష్మి, ప్రొఫెసర్ పి.షీలా తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న వర్క్‌షాప్‌లు, చర్చలు:**

గుసాక్-కార్నివాల్ -2018 లో భాగంగా మొదటి రోజు ఆకట్టుకునే విధంగా చర్చలు, వర్క్‌షాప్‌లు నిర్వహించారు. వివిధ సంస్థలకు చెందిన మానవ వనరుల విభాగం నిపుణులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'రోబోలు భారత యువత భవిష్యత్తు' అనే చర్చా కార్యక్రమం ఆసక్తిగా సాగింది. ప్రపంచంలో ప్రపంచంలో అధిక సంఖ్యలో యువత గల భారతదేశంలో కంపెనీలు ఆటోమేషన్, కృత్రిమ మేధను ఆశ్రయిస్తే నిరుద్యోగం పెరుగుతుందన్న వాదనతో పాటు రోబోలు వినియోగించే పరిస్థితి వస్తే నూతన చట్టాలు, నియంత్రణ చర్యలు అవసరమని సూచనలు విద్యార్థులు చేశారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫోటోగ్రాఫర్లలో ఒకరయిన ఆదిత్య వెంకటేష్ చిన్న కెమెరాలతో సైతం అద్భుత చిత్రాలను ఎలా తీయవచ్చో తెలియజేశారు. క్రౌడ్ సోర్సింగ్‌పై గూగుల్ సంస్థ ప్రతినిధి మొహమ్మద్ నవాజుద్దీన& ఆసక్తి కర విషయాలను తెలియజేశారు.చ

**తేది: 13-3-2018,** **ఎన్.వి.నరసింహం**

**విశాఖపట్నం.** **పత్రికా సంబంధాల అధికారి**